రేపటి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు

వెదురుకుప్పం: మండలంలో మంగళవారం నుంచి రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ప్రేమ్‌రాజ్ కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. నల్లవెంగనపల్లె గ్రామ సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు. గ్రామ వలంటీర్లు 1200 గృహాలను సందర్శించి వివరాలను నమోదు చేసినట్లు చెప్పారు.

టౌన్ బ్యాంక్ డైరెక్టర్‌కు ఆశీస్సులు



జ్యోతిప్రకాష్‌ను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి మంగళం: తన తల్లి మృతి చెంది ఆవేదనలో స్పృహ తప్పి కిందపడి తలకు తీవ్ర గాయమై కోమా స్థితిలో స్విమ్స్ ఆసుపత్రిలో చేరిన తనకు మెరుగైన వైద్యం అందించేలా చేసి, తనకు పునర్జన్మను ప్రసాదించిన దేవుడు టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి అని తిరుపతి టౌన్‌బ్యాంక్ డైరెక్టర్ వేమూరి జ్యోతిప్రకాష్ తెలిపారు. జ్యోతిప్రకాష్ జన్మదినం సందర్భంగా తనకు పునర్జన్మను ప్రసాదించిన ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి పాదాలకు నమస్కరించి, జీవితాంతం రుణపడి ఉంటానని చెప్పారు. పార్టీ నాయకులే కాదు నగర ప్రజలకు ఏ కష్టమొచ్చినా తాము ముందుండి పరిష్కారానికి కృషి చేస్తామంటూ జ్యోతిప్రకాష్‌ను దుశ్శాలువాతో సత్కరించి, నిండు నూరేళ్లు జీవించు అని ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి ఆశీర్వదించారు.

శ్రీకోదండ రామాలయంలో విశేష ఉత్సవాలు

తిరుపతి కల్చరల్: శ్రీకోదండరామ స్వామివారి ఆలయంలో ఈ నెలలో పలు విశేష ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా జనవరి 6, 13, 20, 27వ తేదీల్లో శనివారం సందర్భంగా ఉదయం 6 గంటలకు శ్రీసీతారామలక్ష్మణుల మూలవర్లకు అభిషేకం నిర్వహిస్తారు. సాయంత్రం 5.30 గంటలకు ఊంజల్‌సేవ, తిరువీధి ఉత్సవం, ఆస్థానం నిర్వహిస్తారు. 11న అమావాస్య సందర్భంగా ఉదయం 8 గంటలకు సహస్ర కలశాభిషేకం చేపడుతారు. రాత్రి 7 గంటలకు హనుమంత వాహన సేవ జరుగనుంది. 25వ తేదీన పౌర్ణమి సందర్భంగా ఉదయం 8.30 గంటలకు అష్టోత్తర శత కలశాభిషేకం నిర్వహిస్తారు. ఇదే రోజు పునర్వసు నక్షత్రం సందర్భంగా ఉదయం 11 గంటలకు శ్రీసీతారాముల కల్యాణం వేడుకగా చేపడుతారు. సాయంత్రం 5 గంటలకు స్వామి, అమ్మవారిని తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో శ్రీరామచంద్ర పుష్కరిణి వద్దకు వేంచేపు చేసి అక్కడ సాయంత్రం 5.30 గంటలకు ఊంజల్ సేవ, ఆస్థానం నిర్వహిస్తారు.

ఆలయాలకు ప్రత్యేక బస్సులు

తిరుపతి అర్బన్: నూతన ఆంగ్ల సంవత్సరాది నేపథ్యంలో సోమవారం తిరుపతి బస్టాండ్ నుంచి పలు ఆలయాలకు ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేస్తున్నట్లు డెప్యూటీ సీటీఎం భాస్కర్‌రెడ్డి, ఏటీఎం రామచంద్రనాయుడు ఆదివారం తెలిపారు. సాధారణ చార్జీలతోనే భక్తుల కోసం ప్రత్యేక సర్వీసులు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వివరించారు. ప్రధానంగా తిరుపతి నుంచి కాణిపాకం, శ్రీకాళహస్తి, తలకోన, గుడిమల్లం, అప్పలాయగుంట, నాగలాపురం, బుగ్గ అగ్రహారం ప్రాంతంలోని ఆలయాలకు సర్వీసులు నడుస్తాయని స్పష్టం చేశారు. ఆర్టీసీ అందిస్తున్న ఈ సౌకర్యాలను భక్తులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇంటింటికీ అయోధ్య అక్షింతలు

పాకాల: పవిత్రంగా అయోధ్య రామ మందిరం అక్షింతలు ఇంటింటికీ చేరవేసే పక్రియ పవిత్రంగా చేపట్టాలని శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మహాసముద్రం పట్టాభిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రతీ ఇంటికి 5 గ్రాముల అక్షింతలు ఇవ్వాలని, వాటికి ఇంటిలో తయారు చేసిన అక్షింతలు కలిపి వృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. 22 జనవరి రోజున అయోధ్యలో బాల రాముని ప్రాణప్రతిష్ఠ జరుగుతుందని, ప్రతీ ఇంటి వద్ద వివరించాలని సూచించారు. అదే సమయంలో సమీపంలోని ఆలయంలోగాని, టీవీ ద్వారా ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని వీక్షించే విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. 22న ఇంటిల్లపాది స్నానాలు ముగించుకుని అక్షింతలు నెత్తిపై జల్లుకోవచ్చని, పిల్లలు, చిన్నవారిని దీవించడం, భర్త ఆశీస్సులు, దీవెనలు పొందడం, బీరువాలోని లక్ష్మీస్థానంలో అక్షింతలు ఉంచుకోవడం, పుట్టినరోజు, పెళ్లిరోజు, ఇతర శుభకార్యాల్లో ఈ అక్షింతలను వినియోగించవచ్చని తెలిపారు.

శ్రీమరకతశక్తి దేవి సేవలో హైకోర్టు న్యాయమూర్తి



ఆశీస్సులు తీసుకుంటున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి వి.శ్రీనివాస్

రామచంద్రాపురం: రాయలచెరువు సమీపంలోని శ్రీశక్తిపీఠంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి వి.శ్రీనివాస్ ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పీఠ నిర్వాహకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం పీఠంలో కొలువైన శ్రీవారాహీదేవికి, శ్రీకూష్మాండదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీమరకతశక్తి కాళీదేవికి ముడుపు కట్టారు. ఈ క్రమంలోనే శ్రీశక్తిపీఠం వ్యవస్థాపకులు కుర్తాళం పీఠాధిపతి శ్రీసిద్ధేశ్వరానంద భారతీ స్వామి, మాతాజీ రమ్యానంద భారతీల ఆశీస్సులు పొందారు. ఆలయ సిబ్బంది శ్రీకాంత్, వేణుగోపాల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నిల్వ ఉన్న స్టాక్ ప్రతిరోజూ లెక్కించాలి



తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణశాస్త్రి

పాకాల: ప్రభుత్వ మద్యం దుకాణాల్లో నిల్వ ఉన్న స్టాకును ప్రతీ రోజు లెక్కించాల్సిందేనని చిత్తూరు మద్యం డిపో సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణశాస్త్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ చిత్తూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులునాయుడు, డిపో ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు ఆదేశాల మేరకు మండలంలోని పాకాలలో ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించామని తెలిపారు. కొంత మంది సూపర్‌వైజర్లు నిర్లక్ష్యం వహిస్తూ స్టాక్‌ను సరి చూడడం లేదని, స్టాకు వచ్చిన సమయంలో అందుబాటులో ఉండడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయని పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారులకు సిఫారసు చేస్తామన్నారు. బాటిల్ టు బాటిల్ తనిఖీ చేయడం ద్వారా పొరపాట్లకు తావుండదని వివరించారు. స్టాకులో తేడాలు వస్తే సూపర్‌వైజర్లదే బాధ్యతని గుర్తు చేశారు. ఈ తనిఖీలలో వెరిఫికేషన్ ఆఫీసర్ నాగరాజు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

దీపికకు కరాటేలో గోల్డ్ మెడల్



దీపికను సత్కరిస్తున్న ఆర్టీసీ ఎంప్లాయిస్ ఉద్యోగులు

తిరుపతి అర్బన్: ఆర్టీసీ డ్రైవర్ పీఎం గోపి కుమార్తె పి.దీపికకు కరాటే పోటీల్లో గోల్డ్‌మెడల్ దక్కింది. ఈ క్రమంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డెప్యూటీ జనరల్ సెక్రటరీ ఆవుల ప్రభాకర్‌యాదవ్ నేతృత్వంలో తిరుపతిలోని తమ కార్యాలయంలో సత్కరించి, బహుమతిని అందజేశారు. ఈ నెల 16వ తేదీన విశాఖపట్నంలో నేషనల్ లెవల్ పోటీల్లో పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు. అందులో కరాటే విభాగంలో పి.దీపికకు గోల్డ్‌మెడల్ రావడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు.

పట్టణంలో నాకాబందీ

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ఆదివారం రాత్రి పోలీసులు నాకాబందీ నిర్వహించారు. విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా 1వ పట్టణ సీఐ అంజుయాదవ్ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని యువత అత్యుత్సాహం ప్రదర్శించకూడదన్నారు. రోడ్లపై కేక్‌లు కట్ చేయడం నిషేధమన్నారు. ప్రశాంత వాతావరణంలో న్యూఇయర్ వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు.

ప్రతి ఇంట్లో సంతోషాలు విరియాలి

- న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

తిరుపతి రూరల్: పదేళ్లుగా తమ కుటుంబాన్ని అక్కున చేర్చుకొని ఎంతగానో ఆదరిస్తున్న చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ.. కొత్త ఆశలకు ఊపిరి పోస్తూ.. సరికొత్త ఆలోచనలకు నాంది పలుకుతూ.. 2024కు స్వాగతం పలుకుదామని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో నిస్వార్థంగా జనరంజక పాలన అందించారని తెలిపారు. ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుండా ప్రజల బ్యాంక్ ఖాతాల్లోకే నేరుగా సంక్షేమ పథకాలు జమ చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనపై నమ్మకంతో అక్కున చేర్చుకున్న ప్రజలకు ఎంతో బాధ్యతాయుతంగా సేవకుడిగా నిరంతరం పనిచేశారని పేర్కొన్నారు. ప్రజలు మెచ్చే ఎమ్మెల్యే చెవిరెడ్డి అని చెప్పుకునేందుకు ఎంతగానో గర్వపడుతున్నట్లు మోహిత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అంకిత భావంతో ఆయన ప్రజలకు సేవ చేసే వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని, మీ ఇంటి బిడ్డగా నన్ను ఆదరించి ఆశీర్వదిస్తారని విశ్వసిస్తున్నానని తెలిపారు.



తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

రోబో హోటల్లో లక్కీడిప్ విజేత ఎంపిక



లక్కీడ్రా ద్వారా విజేతను ఎంపిక చేస్తున్న రోబో హోటల్ అధినేత భరత్‌రెడ్డి దంపతులు

తిరుపతి కల్చరల్: ఎయిర్‌బైపాస్ రోడ్డులోని రోబో హోటల్లో ఆదివారం రాత్రి నిర్వహించిన కారు బంపర్ లక్కీడిప్ డ్రా ద్వారా విజేతను ఎంపిక చేశారు. బిరియాని తినండి కారు గెలుచుకోండి నినాదంతో మూడు నెలల క్రితం రోబో హోటల్‌లో బంపర్ డ్రా కూపన్‌లు పంపిణీ చేశారు. ఈ లక్కీడిప్‌కు విశేష స్పందన లభించింది. ఈ మేరకు ఆదివారం రాత్రి నిర్వహించిన లక్కీడిప్ డ్రా ద్వారా రోబో హోటల్ అధినేత భరత్‌రెడ్డి దంపతులు విజేతను ఎంపిక చేశారు. ఇందులో ఎంఆర్ పల్లికి చెందిన రాహుల్ కూపన్ నెంబర్ సి1311 ద్వారా నిస్సాన్ మాగ్నెట్ కారును గెలుచుకున్నారు.

జిల్లా పౌర చైతన్య వేదిక ఆవిర్భావం

తిరుపతి కల్చరల్: ప్రస్తుత సమాజంలో విద్య, తాత్వికత, లౌకిక విధానం, పౌర హక్కులు, మానవ విలువలు, పర్యావరణం, ప్రపంచ శాంతి తదితరఅంశాలపై ప్రజల్లో చైతన్యం కలిగించడం కోసం తిరుపతిలో ఆదివారం తిరుపతి జిల్లా పౌర చైతన్య వేదిక ఆవిర్భవించింది. ఎన్‌జీవో హోంలో ఆదివారం సీనియర్ జర్నలిస్టు రాఘవ శర్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లాలోని పలు చోట్ల నుంచి వివిధ రంగాలకు చెందిన అనేక మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా పౌర చైతన్య వేదిక కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ వేదిక గౌరవాధ్యక్షుడిగా ఎ.రాఘవశర్మ, అధ్యక్షుడిగా వాకా ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా కె.కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా డాక్టర్ తమటం రామచంద్రారెడ్డి, ముష్కర్ అహ్మద్, కార్యదర్శులుగా జి.ప్రతాప్‌సింగ్, జ్ఞానప్రసూన, కోశాధికారిగా ఏ.హరీష్ నియమితులయ్యారు. వీరితో పాటు 11 మంది కార్యవర్గ సభ్యులను ఎంపిక చేశారు. పౌర చైతన్య వేదిక రాష్ట్ర సమన్వయ కర్త ఎస్.గోవిందరాజులు పాల్గొన్నారు.



పౌర చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు వాకా ప్రసాద్



ప్రధాన కార్యదర్శి కె.కుమార్‌రెడ్డి

వాకర్స్‌కు సాత్వికాహారం పంపిణీ



వాకర్స్‌కు సాత్వికాహారం పంపిణీ చేస్తున్న ఆర్కాట్ కృష్ణప్రసాద్, నిర్వాహకులు

తిరుపతి కల్చరల్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరకంబాడి రోడ్డులోని వినాయక సాగర్ వాకర్స్ తాజా పండ్లు, కూరగాయలతో చేసిన బలమైన సాత్వికాహారాన్ని ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ హాజరై సుమారు 500 మందికి సాత్వికాహారాన్ని అందజేశారు. యోగామాస్టర్ వెంకటేశ్వర్లు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దశరథరెడ్డి, బాలాజీ నాయుడు, కృష్ణంరాజు, నరసింహయ్య, కమలమ్మ, వాకర్స్ పాల్గొన్నారు.

క్లస్టర్ కమిటీల నియామకం

తిరుపతి మంగళం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు తిరుపతి నియోజకవర్గంలో నాలుగు విభాగాలుగా క్లస్టర్ కమిటీలను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది.

తిరుపతి క్లస్టర్ 1వ విభాగం

తిరుపతి క్లస్టర్ 1వ విభాగం కమిటీ అధ్యక్షుడిగా ఆదం సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా డి.మునిరాజ, డి.శంకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా వి.వంశీమోహన్, జి.పురుషోత్తంరెడ్డి, డి.మునిశేఖర్‌రెడ్డి, కోశాధికారిగా బి.సుబ్రమణ్యం, కార్యదర్శులుగా జి.శ్రీనివాసరావు, ఎ.మునిరెడ్డి, వి.ప్రభాకర్‌రెడ్డి, కొండల్‌రావు, పి.ధనశేఖర్, కిషోర్‌కుమార్‌తో పాటు 14 మందిని కార్యవర్గ సభ్యులుగా నియమించారు.

2వ విభాగం కమిటీ

తిరుపతి క్లస్టర్ 2వ విభాగం కమిటీ అధ్యక్షుడిగా పడమటి కుమార్, ఉపాధ్యక్షులుగా, ఎం.నాదమునిరెడ్డి, ఎస్.జీవరత్నం, ప్రధాన కార్యదర్శులుగా ఎ.మధుసూధన్‌నాయుడు, ఇ.శివకుమార్, బి.సోమయాజులు, కోశాధికారిగా ఆర్.రఘునందన్‌గౌడ్, కార్యదర్శులుగా ఆర్.బ్రహ్మానందరెడ్డి, పీబీ జాషువా, వి.పుష్పరాజ్, టి.రాజబాబు, ఎ.ముఖేష్, పి.సునీల్‌యాదవ్‌తో పాటు 15మందిని కార్యవర్గ సభ్యులుగా నియమించారు.

3వ విభాగం కమిటీ

తిరుపతి క్లస్టర్ 3వ విభాగం అధ్యక్షుడిగా యచ్చం వాసుయాదవ్, ఉపాధ్యక్షులుగా ఎ. జనార్దన్‌రాయల్, డి.మునికృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా యాదవకృష్ణ, చిమట రమేష్, సి.మల్లి కురబ, కోశాధికారిగా బి.గీతాయాదవ్, కార్యదర్శులుగా జగన్నాథరెడ్డి, జక్కా శరత్, ప్రసన్న, ఎం.ఉష, ధనుంజయులు, బాలాజీతో పాటు 15మంది కార్యవర్గ సభ్యులను నియమించారు.

4వ విభాగం కమిటీ

తిరుపతి క్లస్టర్ 4వ విభాగం కమిటీ అధ్యక్షుడిగా సురేంద్రనాథ్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా గోల్ల మధుసూదన్‌నాయుడు, ఎ.మురళీయాదవ్, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.లోకేష్, బి.శివనాయక్, సి.పుష్పాచౌదరి, కోశాధికారిగా జె.పద్మనాభరెడ్డి, కార్యదర్శులుగా పెరుగు బాబూయాదవ్, ఎ.రవి, జి.పవన్‌కుమార్, ఎం.గిరీష్‌కుమార్, ఎస్.రాజేంద్రప్రసాద్‌తోపాటు 14మంది కార్యవర్గ సభ్యులను నియమించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



కళాకారుల నృత్య ప్రదర్శన

తిరుచానూరు(చంద్రగిరి): వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన శాస్త్రీయ, జానపద నృత్యాలు అలరించాయి. బైరెడ్డిపల్లికి చెందిన కళాతరంగిణి బృందం ఆధ్వర్యంలో కళాకారులు నిర్వహించిన జానపద, శాస్త్రీయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా గణనాథాయ, భావములోన, మొక్కజొన్నతోటలో, ఉరుముల రమ్మంటివే, ధన ధన ధన ధనారే, నీలినీలి కళ్లవాడే, గాజులు తెచ్చి మామయ్య, నాన్న నాన్న నాన్న వంటి పాటలతో పాటు సినీ పాటలకు కళాకారులు దీపిక, శ్రావణి, మంజూష, సాయికీర్తన, గీతిక, లహరి, చాతుర్య, హేమన్య, స్వప్న, రాజగోపాల్, గగన, శాంతి, భరత్ కుమార్, హరి, రేణుక, గోపి, దాము, రాజేష్, మస్తాన్, లక్ష్మీ, శ్రీనాథ్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాటకు తగ్గ అభినయం, హావభావాలతో కళాకారులు చూడచక్కని నత్యాలను ప్రదర్శించడం ద్వారా ప్రేక్షకులు కరతాళ ధ్వనులతో వారిని అభినందనలు తెలిపారు. అనంతరం కళాకారులను ఏఓ ఖాదర్‌వల్లీ సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ, పప్పి, వరప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వారపు సంతలో భోజన వసతి



అన్నదానం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

చంద్రగిరి: వారపు సంతలో వ్యాపారాలు చేసుకునే రైతన్నలకు, వ్యాపారులకు తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 4 గంటల వరకు సుమారు 500 మందికి భోజనం పంపిణీ చేసినట్లు పార్టీ డివిజన్ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆరు నెలలుగా ప్రతి ఆదివారం సంతలో భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. సుదీర్ఘ దూర ప్రాంతాల నుంచి వ్యాపారాలు చేసుకునే వర్తకులు, రైతులు మధ్యాహ్నం ఆకలితో పస్తులుండకూడదనే ఉద్దేశంతో తమ నాయకులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సంకల్పించారన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఆదివారం రుచికరమైన ఆహారాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మాధవరెడ్డి, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, పార్టీ నాయకులు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వెంకటయ్య, ఒంటి బలరామిరెడ్డి ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పెన్షనర్స్ దినోత్సవం



హాజరైన విశ్రాంత ఉద్యోగులు

పాకాల: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో అఖిల భారత పెన్షనర్స్ దినోత్సవాన్ని ఘ నంగా నిర్వహించారు. ఆదివారం పాకాల యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్‌టీఓ జ్ఞానప్రసూన, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయరాంనాయుడు, కార్యదర్శి కృపావరమ్మల ఆధ్వర్యంలో పెన్షనర్స్ పితామహుడు డీఎస్.నకారాకు పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఎస్‌టీఓ మాట్లాడుతూ జనవరి 1వ తేదీ నుంచి జీవన్ ప్రమాణ్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇన్‌కంటాక్స్ రికవరీ విధానంపై క్లుప్తంగా వివరించారు. జిల్లా అధ్యక్షుడు కె.ఆర్.శంకర్ మాట్లాడుతూ పెన్షనర్ల సంఘం ఆవశ్యకతను వివరించారు. అనంతరం సీనియర్ పెన్షనర్లు 35 మందికి పూలమాల వేసి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం లీలావినోద్ గారి కుటుంబ సభ్యులు పెన్షనర్లకు భోజనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కుప్పుస్వామినాయుడు, కె.రామమూర్తి, ఆంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీవారిని దర్శించుకోనున్న కేంద్రమంత్రి



కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న టీటీడీ ఈఓ ధర్మారెడ్డి

తిరుమల: తిరుమల శ్రీవారిని కేంద్రం మంత్రి కిషన్‌రెడ్డి సోమవారం దర్శించుకోనున్నారు. ఆదివారం తిరుమలకు చేరుకున్న ఆయనకు అతిథి గృహం వద్ద టీటీడీ ఈవో ధర్మారెడ్డి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు.

తిరుమలకు తెలంగాణ గవర్నర్



తెలంగాణ గవర్నర్ తమిళిసైకి స్వాగతం పలుకుతున్న డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్

తిరుమల: తిరుమల శ్రీవారిని తెలంగాణ గవర్నర్ తమిళిసై సోమవారం దర్శించుకోనున్నారు. ఆదివారం తిరుమలకు చేరుకున్న ఆమెకు అతిథి గృహం వద్ద రిసెప్షన్ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్ స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు.

టీ షర్టులు ఆవిష్కరణ



టీ షర్టులను ఆవిష్కరిస్తున్న తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి

తిరుచానూరు(చంద్రగిరి): ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా శనివారం తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆదివారం టీషర్టులను ఆవిష్కరించారు. సోమవారం చంద్రగిరి మండల పరిధిలోని శానంబట్ల గ్రామంలో పరుష పందాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా రామచంద్రాపురం మండలం మచ్చారెడ్డిపల్లికి చెందిన నవీన్ ఎక్స్‌ప్రెస్ టీషర్టులను ఆయన ఆవిష్కరించి గ్రామస్తులకు అందజేశారు. నూతన ఆంగ్ల సంవత్సరంలో అందరికి మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట బ్రాహ్మణపట్టు ఎంపీటీసీ యోగానందరెడ్డి తదితరులు ఉన్నారు.

గోశాలకు ఆవు దూడ వితరణ



ఆవుదూడను వితరణ చేస్తున్న దాత సుబ్రహ్మణ్యం, కుటుంబ సభ్యులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాలకు ఆదివారం తమిళనాడు రాష్ట్రం తిరవళ్లూరు జిల్లా మేటపల్లికి చెందిన డి.సుబ్రహ్మణ్యం, కుటుంబ సభ్యులు ఆవు, దూడతో పాటు వాటి సంరక్షణకు రూ.10వేలు వితరణ చేశారు. వీటిని పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వీకరించారు. దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. స్వామి, అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో వేదపండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈక్రాప్ నమోదు తప్పనిసరి



కాళమనాయుడుపేటలో ఈక్రాప్ చేస్తున్న ఎంపీఈఓ

సత్యవేడు: మండలంలోని రైతులందరూ తప్పని సరిగా ఈక్రాప్ బుకింగ్ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి మురళి తెలిపారు. ఆదివారం వ్యవసాయ సిబ్బంది మండల పరిధిలో కాళమనాయుడుపేట, నరసరాజు అగ్రహారం గ్రామాల్లో పంట పొలాలకు వెళ్లి ఈక్రాప్ చేసి, రైతులకు అవగాహన కల్పించారు. ఎంపీఈఓ పురుషోత్తం రెడ్డి, సర్పంచ్ జయ, రైతులు శ్రీనివాసరావు, రాధాకృష్ణయ్య, సుబ్రమణ్యం, వీరభద్రయ్య పాల్గొన్నారు.

క్లుప్తంగా

శ్రీవరి సాగులో అన్నదాతలు



యంత్రంతో వేస్తున్న శ్రీ వరి పంట

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కాంపాళెం, పల్లమాల, కాటూరు, కనమనంబేడు గ్రామాల్లో రైతులు యంత్రంతో శ్రీవరి పంటను వేస్తున్నారు. కాంపాళెం గ్రామంలోని 20 ఎకరాల్లో శ్రీ వరిపంట సాగుచేస్తున్నారు. శ్రీ వరి పంటను వేయడం వలన రైతులు అధిక దిగుబడిని సాధించవచ్చునని తెలిపారు. వరి పంట సాగు సులభతరమైందన్నారు. రైతులకు కూలీల సమస్య ఉండడంతో యంత్రముతో శ్రీ వరి పంటను వేయడానికి మక్కువ చూపుతున్నారు. శ్రీ వరిని సాగు చేయడం వలన ఎరువులను తక్కువ మోతాదులో వాడుకోవచ్చుని తెలిపారు. నీటి వాడకం తగ్గుతుందని, విద్యుత్ ఆదా అవుతుంది. కూలీలు నాటిన వరిపంటకంటే ఎకరాకు ఐదు బస్తాలు ధాన్యం పెరుగుతుందని, ఖర్చు తగ్గుతుందని రైతులు అంటున్నారు. ఇప్పటికే పల్లమాల, కారణి గ్రామాల్లో శ్రీవరిని రైతులు సాగుచేస్తున్నారు. శ్రీవరిలో కలుపు ఉండదని, తెగుళ్లు ఎక్కువగా రావని, ధాన్యం నాణ్యతగా ఉంటుందని రైతులు అంటున్నారు.

5 నుంచి వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ

వెదురుకుప్పం: మండలంలో ఈ నెల 5వ తేదీ నుంచి వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ప్రేమ్‌రాజ్‌కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పింఛన్‌దారులకు ఇచ్చే రూ.2,750 నగదును రూ.3 వేలకు ప్రభుత్వం పెంచినట్లు చెప్పారు. కొత్తగా 283 మంది పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 173 మందిని గుర్తించి సిఫార్సు చేసినట్లు చెప్పారు. మిగిలిన 110 మంది వారి అర్హతలను పరిశీలించి మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. కాగా వెదురుకుప్పంలో 5న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ద్వారా పింఛన్లను అందజేస్తున్నట్లు తెలిపారు.

దీర్ఘకాలిక వ్యాధులను గుర్తించండి

శ్రీరంగరాజపురం: గ్రామాల్లో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులను గుర్తించి వారికి ఉచితంగా మందులు అందించాలని మండల వైద్యాధికారి డాక్టర్ బాలసుబ్రమాణ్యం రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆరోగ్య సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం తయ్యూరు, శెట్టివానత్తం సచివాలయ పరిధిలోని గ్రామాలకు డాక్టర్ బాలసుబ్రమణ్యంరెడ్డి తన సిబ్బందితో కలసి ఇంటింటికీ వెళ్లి రోగులను సందర్శించి 382 మందికి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గిరిబాబు, జయలక్ష్మి, ఎంపీటీసీ సిద్దయ్య, నాయకులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు

నగరి: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ఆలయాలు ముస్తాబవుతున్నాయి. స్థానిక కరియమాణిక్య స్వామి ఆలయంలో రాజీవ్‌నగర్ గుట్టపై వెలసిన సాయి దివ్యధామంలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కరకంటేశ్వర స్వామి ఆలయంలో, బుగ్గ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.









కొత్త సందడి!

తిరుపతిలో 2024కు గ్రాండ్ వెల్‌కమ్ పలికారు. ఆదివారం అర్ధరాత్రి వేళ న్యూ ఇయర్ సందర్భంగా సంబరాలు వెల్లువెత్తాయి. దేవాలయాలను ప్రత్యేకంగా అలంకరించారు. హోటళ్లు, రెస్టారెంట్లలో పార్టీలు నిర్వహించారు. కేక్‌లు కత్తిరించి, డ్యాన్సులు వేస్తూ ఒకరికొకరు ఆత్మీయంగా న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలు స్టార్ హోటళ్లలో సినీ పాటలకు నృత్యాలు చేసే పలు ఈవెంట్లను నిర్వహించారు.

- సాక్షి ఫొటో గ్రాఫర్, తిరుపతి



నడకదారిపై మంచు దుప్పటి

తిరుమల నడకదారిపై ఆదివారం మంచు దుప్పటి పరచుకుంది. పచ్చని చెట్ల మధ్య పొగ మంచు వాలడంతో ప్రకృతి పులకరించింది. నడక దారుల్లోని గోపురాలు మంచు తెరల మధ్య కనువిందు చేశాయి. - సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

ముక్కంటి సేవలో ప్రముఖులు



గురుదక్షిణామూర్తి సన్నిధిలో రామేశ్వరం ఎమ్మెల్యే ఖాదర్‌బాషా అలియాస్ ముత్తు రామలింగం



అనంతపురం కలెక్టర్ గౌతమికి జ్ఞాపిక అందజేస్తున్న ఆలయ అధికారులు

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. తమిళనాడు రాష్ట్రం రామేశ్వరం ఎమ్మెల్యే ఖాదర్‌బాషా అలియాస్‌ముత్తు రామలింగం, అనంతపురం కలెక్టర్ గౌతమి దర్శించుకున్న వారిలో ఉన్నారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు జయశ్యామ్ రాయల్, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

నగరి: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నగరి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఆదివారం స్థానిక వశిష్ఠ విద్యాలయ పాఠశాల మైదానంలో ఏర్పాటుచేసిన సమావేశంలో 65 మంది వృద్ధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ క్లబ్ సభ్యులు దుప్పట్లను అందించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ డైరెక్టర్ ప్రభాకర్‌రాజు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏ.మోహన్, ఎంఈఓలు హరిప్రసాద్ వర్మ, జయరామరాజు, సభ్యులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో ఉన్నత శిఖరాలు

- ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు బ్రేకులు వేసిన చంద్రబాబు
- విద్యార్థుల నుంచి ఫీజు వసూలు చేసిన కళాశాలలు
- క్రమం తప్పకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తున్న వైఎస్సార్ సీపీ
- జగనన్న విద్యాదీవెనతో చదివి ఎంఎన్‌సీ కంపెనీల్లో రూ.లక్షల ప్యాకేజీతో ఉద్యోగాలు
- సీఎం జగనన్నకు రుణపడి ఉంటామంటున్న లబ్ధిదారులు



తిరుపతి సిటీ: పేద కుటుంబాల నుంచి ఇంజినీర్లు, డాక్టర్లు వంటి ఉన్నత స్థాయి ఉద్యోగాలకు ఎంపిక కావాలనే ఉన్నత లక్ష్యంతో దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రవేశపెట్టారు. తర్వాత వచ్చిన చంద్రబాబు ఆ పథకానికి తూట్లు పొడిచారు. కళాశాలలకు ఫీజులు చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పే విద్యార్థులు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో జగనన్న విద్యా దీవెన పథకం ఇంద విద్యార్థుల తల్లి ఖాతాల్లో క్రమం తప్పకుండా నిధులు జమ చేస్తున్నారు. ఎంతో మంది సాఫ్ట్‌వేర్, ఎంఎన్‌సీ కంపెనీల్లో రూ.లక్షల ప్యాకేజీతో ఉద్యోగాలు చేస్తున్నారు. జగనన్న విద్యాదీవెనతోనే ఈ స్థాయికి చేరుకున్నామని, సీఎం జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

నిందాముంచిన బాబు ప్రభుత్వం

చంద్రబాబు ప్రభుత్వం విద్యావ్యవస్థను నాశనం చేసింది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సక్రమంగా చెల్లించకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు నరకం చూపించాయి. పరీక్షల సమయంలో హాల్ టికెట్ ఇవ్వకుండా నిలిపివేశాయి. దీంతో తల్లిదండ్రులు అప్పులు చేసి ఫీజు చెల్లించిన సంఘటనలు కోకొల్లలు. సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన వెంటనే గత ప్రభుత్వం పెట్టిన రూ.వేల కోట్ల బకాయిలను చెల్లించారు.

రూ.4.48 లక్షల ప్యాకేజీతో పనిచేస్తున్నాను



మాది కర్నూలు. నేను తిరుపతి శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేశాను. మానాన్న చిన్న కంపెనీలో పనిచేస్తారు. జగనన్న విద్యాదీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఏడాదికి రూ.35 వేలను క్రమం తప్పకుండా చెల్లించడంతో ఫీజు చెల్లించే బాధ తప్పింది. కోర్సు పూర్తి చేసి క్యాంపస్ ఇంటర్వ్యూల్లో రూ.4.48 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం సాధించాను. జగనన్నకు కృతజ్ఞతలు.

-కే లీలాధర్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, జబ్ గ్లోబల్ కంపెనీ, హైదరాబాద్

విప్రోలో పనిచేస్తున్నా



మాది రాయచోటి. నాన్న రైతు. మాది మధ్యతరగతి కుటుంబం. జగనన్న ప్రతి ఏటా రూ.35 వేలు ఫీజు రీయింబర్స్‌మెంట్ తల్లి ఖాతాలోకి జమ చేశారు. తిరుపతి శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేశాను. క్యాంపస్ ఇంటర్వ్యూలో విప్రో టెక్నాలజీస్‌లో రూ.3.5 లక్షల ప్యాకేజీతో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఉద్యోగం సాధించాను. చాలా సంతోషంగా ఉంది.

-ఎస్ పుష్ప, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, విప్రో టెక్నాలజీస్, హైదరాబాద్

ఫీజు రీయింబర్స్‌మెంట్ అండగా నిలిచింది



మాది స్వస్థలం తిరుపతి. నాన్న పూజారిగా పనిచేస్తున్నారు. మధ్య తరగతి కుటుంబం. సీఎం జగనన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో సీకాం కళాశాలలో బీఎస్‌సీ కంప్యూటర్స్ డిగ్రీ పూర్తి చేశాను. నేను బెంగళూరులో పేరొందిన ఆక్సెన్‌చేర్ టెక్నాలజీస్ సంస్థలో సర్వీస్ అసోసియేట్‌గా రూ.3.5 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం చేస్తున్నాను. థ్యాంక్యూ సీఎం సార్.

- జీటీ దుర్గాప్రసన్న, సర్వీస్ అసోసియేట్, ఆక్సెన్‌చేర్ టెక్నాలజీస్, బెంగళూరు

టీసీఎస్‌లో గ్రాడ్యుయేట్ ట్రైనీగా చేస్తున్నా



మాది తిరుపతి. జగనన్న ఇచ్చే ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో 2021లో సీకాం కళాశాలలో బీఎస్సీ పూర్తి చేశాను. ఆర్థికంగా వెనుబడిన కుటుంబాలకు సీఎం జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, విదేశీ విద్యాదీవెన ద్వారా అండగా నిలవడం సంతోషంగా ఉంది. మా స్నేహితులు ఎంతో మంది జగనన్న విద్యాదీవెనతో ఉన్నత విద్యను అభ్యసించి లక్షల ప్యాకేజీతో మంచి ఉద్యోగాలు సాధించారు.


- రూపా బాయి, గ్రాడ్యుయేట్ ట్రైనీ, టీసీఎస్, చెన్నై

బెంగళూరులో జాబ్ వచ్చింది



మాది పులివెందుల. నాన్న రైతు. తిరుపతి గేట్ కళాశాలలో బీసీఏ చదివాను. నాకు జగనన్న ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా ఏడాదికి రూ.24 వేలు చెల్లించింది. గత మాసంలో జరిగిన ప్రాంగణ ఎంపికలో బెంగళూరు పల్లీ టెక్నాలజీ సంస్థలో రూ.5 లక్షల ప్యాకేజీతో సాఫ్ట్‌వేర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించాను. సీఎం జగనన్నకు రుణపడి ఉంటాం.

-గీత, సాఫ్ట్‌వేర్ అసిస్టెంట్, పల్లీ టెక్నాలజీ, బెంగళూరు



ధగధగల సేతు

తిరుపతిలోని శ్రీనివాస సేతు కొత్త కాంతులతో ధగధగలాడుతోంది. ఈ ఫ్లైఓవర్‌పై ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలతో నూతన శోభ సంతరించుకుంది. 2024 ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా శ్రీనివాస సేతు జిలుగులు తిరునగరికి అలంకరణగా మారాయి.

- సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

